

# పాపకోసం కాదు మాకోసం

పులికంటి వసంత కుమారి

"కౌసల్యా సుప్రజారామ ...." పులిక్కిపడి ఇందిర కళ్ళు తెరచి చూసింది. పూజ గదిలోనుండి శ్లోకం శ్రావ్యంగా మధురాతి మధురంగా మనోహరంగా వినిపించింది. యథావిధిగా పెరటిగోడ దగ్గరకు నడచింది ఇందిర.

ప్రభాత సమయం. తూర్పు వైపున కనుమలనుండి సూర్యభగవానుడు బద్ధకంగా వళ్ళువిరుచుకొని ప్రకృతివేళ్లోలనాలిక మెల్లగా ఎత్తదాన్ని చిలికిస్తూ పైకివస్తున్నాడు. భూమాతను అలిసే కిమూన్నట్లు పారిజాతంపువ్వులు దట్టంగా పరచుకొని వున్నాయి. కనకాంబరాల కాంతితో వున్న కాడలు దూరంనుంచి చూడడానికి యెంతో మనోహరంగా వున్నాయి. పెరటి గోడనానుకుని వున్న మెట్లుదిగి క్రిందికి వెళ్ళింది. అప్పుడే విచ్చుకొన్న గులాబీలో... హిమబిందువులు అందంగా మెరుస్తున్నాయి. మెత్తటిగులాబీరేకుపై అమాయకంగా మెరుస్తున్న హిమబిందువులపైన తన్మయంతో కొమ్మను వదిలేస్తూ వ్వు...ఏ క్షణాన కరిగిపోతాయో వాటికేం తెలుసు! పొడవైన తెలుపు పెనవేసుకొని గాలిలోకి తలలూపుతూ ... అటుఇటూ కదలుతున్న జాజిచెట్టువైపు అప్యాయంగా చూసింది. తాంతామని సువర్ణ కిరణాలు మీదపడగానే పులిక్కిపడి తడబడుతూ సిగ్గుతో మొహం దాచుకోలేక మెరుస్తున్నాయి లేతచిగుళ్ళు! ఆహారాన్వేషణకై పక్షులు రెక్కలు టపటపలాడించుకొంటూ దూర తీరాలకు పయనమౌతున్నాయి. పక్షులు. రోజురోజూ వింతశోభలు ఒలకబోస్తున్న ప్రకృతిమాతను తన్మయంగా చూసింది ఇందిర!

"ఏవమ్మోయ్ అర్ధమొగుడా" పులిక్కిపడి వెనుదిరిగింది. నవ్వుతూ వస్తున్న మీనాక్షిని చూడగానే ఇందిర మొహం గంటు పెట్టుకొంది.

దగ్గరకొచ్చిన మీనాక్షి అదేపనిగా వెనుమానం "ఏం తల్లీ ఇంకా అన్వేషణ పూర్తి లేదా? ఈ రోజుకిక చాలుపద. అత్తయ్య రమ్మంటూంది.

"పసాలే బాబు.... చల్లగా వుంది" చుట్టూ చూస్తూ అన్నది.

"అయితే స్టేషన్‌కు వెళ్ళవా?"

ఓ.... అదా.... పకపకనవ్వింది అలా చెప్పవమ్మా ఈరోజు అన్నయ్య వస్తాడు కదూ.... మీనాక్షి బుగ్గలు పుణుకుతూ తమాషాగా అడిగింది ఇందిర.

ఛీ....ఛీ....నీకు బుద్ధిలేదు. అరుణిమ దాల్చిన మొహాన్ని ప్రక్కకు తిప్పుకొంటూ రా....రా అవతల చాలు పనుంది. ఇందిర చేతులు తప్పించుకొని ముందుకు నడచింది మీనాక్షి. వదినను అనుసరించింది ఇందిర.

• • •

ఇంకా ..ఇంకా...హడావడిగా లోపల కొచ్చింది మీనాక్షి! అద్దంముందు నిలబడి జుట్టుచిక్కు తీసుకొంటున్న ఇందిరను చూడగానే నవ్వు కోపంవచ్చింది. ఏమిటి ఇలానే వున్నావ్. "స్టేషన్‌కురావా" కనుబొమ్మలు ముడుస్తూ అన్నది.

"సారీ వదినా రావాలని లేదు" జుట్టు ముందుకేసుకొని మధ్యలో పట్టుకొని కొసలు దువ్వుతూ అన్నది.

వెక్కిరిస్తూ ఏమైంది నీకలా అన్నాననే ఈ కోపం.... చిన్నబుచ్చుకొంటూ అన్నది మీనాక్షి.

అబ్బే... అదేంలేదు యెందుకో మళ్ళీ తిక్కరేగినట్టుంది కళ్ళాలు వేసి పట్టినా కూడా మనసు నిలవటంలేదు వదినా! ప్లీజ్ ఏమీ అనుకోకు.... నువ్వు వెళ్ళు తిరుగుతున్నట్టుంది. ఒక్కసారి ఇందిర కళ్ళల్లోకి పరీక్షగా చూసి వెనుదిరిగింది మీనాక్షి.

• • •

ట్రైన్ దిగిన ఆనంద్ చుట్టూ కలయ చూశాడు దూరంగా మీనాక్షి నిలబడం చూసి ఉత్సాహంగా చెయ్యి వూపాడు.

నవ్వుతూ దగ్గరకొచ్చిన మీనాక్షి ప్రక్కన ఆగిపోయింది మొహంలో ... గబా రంగులుమారి వెనువెంటనే గంభీరంగా తయారైయింది.

"ఏమిటి....అలావున్నావ్ కారణం.... అందుకొంటూ మీనాక్షివైపు ...

కూకాడు వెనువెంటనే వచ్చేశాడు.

ఓ....అదా.... ప్రక్కకు తిరిగాడు. చేతిలో మూడేళ్ళ పాపతో వున్న సుధాకర్ ఇబ్బందిగా కదిలాడు. మీనాక్షి చూపులు తన పై నిలవగానే నవ్వాలని ప్రయత్నించాడు. కానీ నవ్వలేకపోయాడు.

మొదట మీనాక్షే తేరుకొంది.... ఒకసారి తన వైపు చూసి.... ఏం తమ్ముడూ బాగున్నావా పాపను ఇమ్మన్నట్లు చేతులు చూపింది. 'వూ....రాను' అని అర్థంగా త్రిప్పుతూ ఓ చెయ్యి తండ్రి మెడచుట్టి తల భుజంమీద ఆన్చుకొన్న పాపను చూసి నవ్వింది మీనాక్షి.

సరే పదండి. ఆనంద్ అనడంతో ముగ్గురూ బయటకు నడిచారు.

మీ ఆరోగ్యం ఎలా వుంది .... గాయం మానిందా?....

సుధాకర్ మాటలకు వులిక్కిపడింది. మీనాక్షి చురుగ్గా ఆనంద్ వైపు ఓ చూపు విసిరి... మీకెలా తెలుసు అయినా అదే మంత పెద్దదెబ్బ కాదులే వారంరోజులకే మానిపోయింది. బదులుగా ఏదో సుధాకర్ అనడం కూడా మీనాక్షి వినిపించుకోలేదు. బయటకు చూస్తూ హఠాత్తుగా వచ్చిన సుధాకర్ రాక కారణం వూహించేలోపలే కారు పోర్టికోలో వచ్చి ఆగింది.

• • •

కారు చప్పుడు వినగానే అన్నయ్యా! అంటూ పరుగున వచ్చిన ఇందిర తెల్లపోయింది తనకాదు కదా.... అనుకొంటూ కళ్ళు నలుపుకొని మరీ చూసింది. సందేహం లేదు.... అతనే.... అతనే.... ఐతే ఎందుకొచ్చినట్లు? కళ్ళల్లో తిరిగిన నీళ్ళు బలవంతంగా ఆపుకొంటూ .... వచ్చినంత వేగంగానే తిరిగి వెళ్ళిపోయింది.

ఇందిర రాకతో మొదలైన కాలం .... ఇందిర తిరిగి వెళ్ళిపోగానే ఆగిపోయినట్లనిపించింది సుధాకర్‌కు. అదోలా నిలబడిపోయిన సుధాకర్ భుజం పై మెల్లగా తట్టి .... ముందుకు నడిచాడానంద్ అనుసరించాడుసుధాకర్

• • •

మంచం పై వాలిపోయిన ఇందిర వెక్కి వెక్కి ఏడ్వసాగింది. నిర్మలంగా సాగిపోయే నీటిలో రాయి విసిరినట్లు ఇప్పుడిప్పుడే కూడదీసుకొంటున్న మనశ్శాంతిని విచ్ఛిన్నం చేయడానికే వచ్చినట్లున్నాడు, తనేం చేసింది. ఎందుకిలా కక్ష కట్టినట్లు తన మీద పగ సాధించుకొంటున్నాడు. భగవాన్! .... ఇప్పుడు తనేంచెయ్యాలి.... మూడేళ్ళనాటిసుధాకర్ మాటలు జ్ఞాపకంవచ్చాయి.... ఆ రోజు .. పాపకు పాలిస్తూ తన్మయంగా పాప తల నిమురుతున్న ఇందిరమీద నీడపడగానే వులిక్కిపడింది భయంగా తల ఎత్తిచూసింది. చెదిరినజుట్టుతో.... వాడిన మొహంతో లాలాగా వ్రేలాడుతున్న నలిగిన బట్టలతో వున్న సుధాకర్ వైపో కసారి చూసి ... తల దించుకొంటూ ముడుచుకపోయింది. ఇందిర.

ఎంత మోసం....ఏది జరగకూడదనుకొన్నాడో....అదే కళ్ళెదుట .... ప్రత్యక్షంగా జరగడం చూసి సహించలేకపోయాడు....ఎంత నాటకం సుధాకర్‌కు ఆ మరునాడు జరిగిన సంఘటన చటుక్కున గుర్తొచ్చింది: "పాప పాలు


మా ఖాతాదారులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

అందమైన, ఆకర్షణీయమైన, అధునికమైన రకరకాల దుస్తుల హోల్‌సేల్ వ్యాపారంలో మర్యాదకు, మన్ననకు, నిజాయితీకి మారుపేరు.

పెరువాళ్ళ వెంకటసుబ్బారావు

హోల్‌సేల్ క్లాత్ మర్చంటు

విజయవాడ - 1

ఫోన్ : 7746

వస్త్రలత షాప్ నెం.51

మురళీ క్లాత్ స్టోర్సు

ప్రొప్రయిటర్ : పెరువాళ్ళ లక్ష్మీకుమారి

హోల్ సేల్ క్లాత్ మర్చంటు

వస్త్రలత నెం 51 విజయవాడ - 1

స్త్రీలకేకాదు, పురుషులకు కూడా కావలసిన కొత్తరకాలు ఎన్నో వచ్చాయి.

మీరు మీ దుకాణమునకు కావలసిన సరుకులు ఎన్నుకొనవచ్చును

ఓ సారి మా షాపుకు విచ్చేయండి.

తాగటంలేదు"? .... మంచం ప్రక్కన పాలసీసాతో నిలబడి వున్న ఇందిర .... గోడ వైపు చూస్తూ అన్నది.

అంతవరకు పేపరు చదువుతున్న సుధాకర్.... ఏమరుగా పేపరు మడచి ప్రక్కన పడేస్తూ దగ్గరగా వచ్చి ఒక్కసారి తీక్షణంగా ఇందిర వైపు చూసి .... గబుక్కున చేతిలోవున్న సీసాందుకొని మంచం పై కూర్చున్నాడు. ముత్యపు చిప్పల్లో మెరుస్తున్న ముత్యాల్లా .... తెల్లటి మొహం పై మెరుస్తున్న నల్లటి కళ్ళ వైపు అప్యాయంగా చూస్తూ .... "ఏం నాన్నా .... ఆకలిగా లేదు.... అమాయకంగా నవ్వుతున్న పాప నోటికి సీసా అందించాడు. కానీ పాప నవ్వే మిరా ఒక్క చుక్క కూడా తాగక పోవటంతో .... అనుమానంగా ఇందిర వైపు చూశాడు. ఇందిర నిర్లక్ష్యంగా తలతిప్పుకోవడం చూసి.... వుడికిపోయాడు. ఏయ్ ....నిన్నే....పాపకుపాలిచ్చావా?

'లేదు!' అప్రియంగా వచ్చింది సమాధానం!

మరెందుకు పాలు తాగటం లేదు .... అయినా నిన్ను నమ్మమంటావా? .... ఇందిర కళ్ళల్లోకి గుచ్చిగుచ్చి చూస్తూ అడిగాడు.

"మీరు నమ్మి నమ్మితే .... నమ్మక పోయినా నా కనవసరం. తప్పన్న పని చేసేటంత మూర్ఖురాల్ని కాను. గిరుక్కున వెనుదిరిగింది.

'ఇందిరా!....'

చాచి చెంపమీద.... ఒకటివేయాలన్నంత కోపం వచ్చింది తనకప్పుడు. ఇదన్న మాట పాప అప్పుడప్పుడు పాలు తాగక పోవడానికి కారణం! కనుబొమ్మలు ముడి వాడు కప్పించటంలే .... ప్రత్యక్షంగా జరిగే కార్యక్రమాన్ని కూడా చూడలేని గ్రుడ్డివాడిని. ఎవరో వెక్కిరించినట్లయింది. దెబ్బతిన్న బెబ్బులిలా అయ్యాడు. మొహం కఠినంగా మారింది. కళ్ళు ఎరుపురంగుకు తిరిగాయి. అయినా సహనంతో కోపంతో మెలితిరిగిపోసాగింది.

మౌనంగా పాపను మంచంపై పడుకో-

# మోసగాడికి మోసగాడు

ఒకాయన ఒక హోటలుకు వచ్చాడు. పూరీ ఆర్డరిచ్చాడు. అతను బాగ ఆకలి మీద ఉన్నాడేమో బాగా కూర వేసుకుని వట్టమ్మని ఆర్డరిచ్చాడు.

సర్వరు:- ఈ కూర వేసుకోవడం అనేది మీరిచ్చే టిప్ మీద ఆధారపడియుంటుంది.

అతను అంటే:-

సర్వరు:- మీరు టిప్ ఎక్కువ ఇస్తే ఇవ్వాల్టి కూర తెస్తాను లేకపోతే నిన్నటి కూర.

ఆయన కొంచెంసేపు ఆలోచించాడు. "సరే పట్టా" అన్నాడు. తేగానే తినేశాడు. మామూలుగ వేసే అంతటి టిప్‌ను మాత్రమే ఉంచాడు. సర్వరు మొకం ఎలా వుందో అని చూస్తానికి తల ఎత్తాడు.

సర్వరు:- మీరు ఇటువంటి పనేదో చేస్తారని మీకు నిన్నటి కూర తీసుకొచ్చాను.

ఈ సారి అమృతం తాగినవాడి ముఖంలా తయారయింది అతనికి.

పి. చంద్రశేఖర్ ఆజాద్ (రేపల్లె)

బెట్టి వెనుదిరిగి సుధాకర్ వైపు చూసింది. అతని కళ్ళలోని తీక్షణానికి క్షణం కంపించినా మరుక్షణమే .... మొండిధైర్యంతో నిలబడిపోయింది ఇందిర.

"ఇం....ది....రా.... సుధాకర్ దగ్గరగావచ్చి ఇందిరబుజాన్ని గుచ్చిపట్టుకోవడంతో వులిక్కిపడి తలయెత్తి చూసింది. అతని నోటినుంచి విస్కీవాసన గుప్పుమంది.

"ఏమిటి! సుధాకర్ చెయ్యి విసురుగా తోసేస్తూ అడిగింది.

అయితే రోజూ నువ్వు....మాటపూర్తి కాకముందే.... అందుకొంది. అవును పాపకు రోజూపాలిస్తున్నాను. కల్తీపాలు మాటపూర్తి కాకముందే ఇందిర చెంప చెళ్ళుమంది. అసహ్యంగాసుధాకర్ వైపు చూసిందిఇందిర.

నీకెన్నిసార్లు చెప్పాలి.... బుద్ధిలేదూ ఇంకెప్పుడన్నా ఇలాచేసావంటే అన్నదంది.

నేనేమీతప్పుపని చేయలేదు. మొహం ప్రక్కకుత్రిప్పుకొంటూ అన్నది ఇందిరా నువ్వంటే.... నా కిష్టంలేదు. కారణం నలానా అని చెప్పలేను గనక....గనక మీనాన్న నా మెడలో గుదిబండ కట్టి వెళ్ళారు. ఇష్టంలేకున్నా భరిస్తున్నాను. చెప్పినట్లువిని నోరుమూసుకుని పడుంటు. అట్టవాగావంటే నేను మంచిదాన్నికాను.

అవును పాపం మీ మంచితనం సంగతి తెలియందా?

"ఇం....ది....రా....గట్టిగా అరిచాడు

యెందుకలా అరుస్తారు "గొప్పింటి పోయినట్లు తిప్పలపాలైనట్లు" మానాన్న కోరినపుడే యెందుకుచెప్పకూడదు." అవ పాపదశలో స్నేహితుని కొడుకు....తన కోరిక నెరవేర్చాలన్న గొప్పమనస్సురానా అంతగా పెళ్ళికి ఒప్పుకొంది. పైగా మన్నం ఉన్నారు పోసితేంటి జరిగిపోయినదానికి ఇప్పుడు వాదులాడుకొంటేలాభమేముంది ఇప్పుడే చెప్తున్నాను. ఇకపాపకు పోత పాలు పోయడానికి వీల్లేదు.

"అసంభవం.... అలా జరగడానికి

ప్లీడు." మధ్యలోనే గట్టిగా అరిచాడు.

ఎందుకు జరక్కూడదు? నేనంటే ఇష్టంలేదు.... నా రక్తం పంచుకొని పుట్టిన పాపనుకూడ కాదని. ఇదెక్కడిన్యాయం? ఇందిర నవ్వింది. క్షణంపాటు సుధాకర్ పిచ్చివాడిలా చూశాడు. మరుక్షణమే ఎర్ర బడిన మొహంతో ఇందిరను ముందుకు తోస్తూ.... వెళ్ళు తక్షణం ఇక్కడ్నుంచి వెళ్ళిపో.... మువ్విక్కడ ఉండడానికి వీల్లేదు. క్షణంఆగాడు. అసహనంగా సుధాకర్ వైకోకసారి చూసి,—వెళ్ళాను వ్యక్తిత్వాన్ని చంపుకొని.... జీవచ్ఛవంలా మీరు చెప్పినట్లుఇంటూ ఒక్కవరోజులు నేనీఇంట్లో బ్రతకలేను. గబగబామంచం వైపుకు నడిచింది.

"ఆగు."

అడుగు ముందుకు వేయబోయిన ఇందిర ఆగిపోయి ప్రశ్నార్థకంగా సుధాకర్ వైపు చూసింది.

ఉయ్యాల ముందుకువచ్చినసుధాకర్ గబుక్కున పాపను అందుకొని గుండె లకు హత్తుకొంటూ "ఇక వెళ్ళు.... నిర భ్యంతరంగా వెళ్ళు" అన్నట్లో ఏమొహం వాకిటివైపు...

క్షణంలో జరిగిన ఈ పనికి హతాశు రాలైంది ఇందిర. కళ్ళల్లో తిరుగుతున్న నీళ్ళను బలవంతంగా నొక్కిపెట్టి పాప నివ్వండి.... వెళ్ళాను' బొంగురుపోయిన కంఠంతో అడిగింది.

'ఇవ్వను' కచ్చితంగా అన్నాడు.

"ఎందుకివ్వరు? పాలుతాగే పసి కందును వేరుచేయడానికిచట్టంఒప్పుకోదు"

"ఓహో.... బెదిరిస్తున్నావా? విల క్షణంగా నవ్వాడు.

"బెదిరింపు కాదు అర్థిస్తున్నాను. పాపనునాకివ్వండి" ఏడుస్తూ అన్నది.

నీ ఏడుపుం కిక్కడెవరూ కరిగిపోరు ఇప్పుడే చెప్తున్నా.... ఇందిరా పిచ్చిగా కోర్టుద్వారా నాపైనగ సాధించాలని చూడకు. ఏదేం తవరకూ పాప నా దగ్గరే ఉండాలి. వెళ్ళిపో!" తర్వాత మన కలయిక కోర్టులోనే డైవర్సుకు సిద్ధంగా వుందు.

అలా జరగడానికి వీల్లేదు.... పాపను అందుకోవడానికి ముందుకొచ్చిన ఇందిరను బలంగా ప్రక్కకు తోశాడు. అంతో కగావున్న ఇందిర విసురుగా వెళ్ళి గడప మీదపడింది. ఆ పతనం మళ్ళీ లేవలేక పోయింది. సుధాకర్ ఇందిరను దాటు కొంటూ పాపతోసహా వెళ్ళిపోయాడు.

ఆ పోవడం పోవడం మళ్ళీ తిరిగి రానేలేదు ఎక్కడవుందీ కూడా తెలియ లేదు. చేసిన ప్రయత్నాలన్నీ .... వృధా అయ్యాయి. అలా పోయిన అతను మూడేళ్ళ తర్వాత పనికట్టుకొని ఎందు కొచ్చాడు. మానిన గాయాన్ని రేపడానికే కమా?....

తలుపు దబదబా బాదడంతో ఉలిక్కి


మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మా శుభాకాంక్షలు

కింగ్ ఆఫ్ శారీస్
బెనారస్, బెంగుళూరు
ధర్మవరం, కంచి, అరణి

చీరలు మ్యాచింగ్ చోళీలకు దయచేయండి

రావి
శోభనాద్రి చౌదరి
ఎయిర్ కండిషన్ క్లాత్‌షాపు

ఫోన్: నెం. 270 — గుడివాడ



ముఖ్యమైన విజ్ఞప్తి
నగదు వ్యాపారం    నగదు వ్యాపారం

నది లేచిన ఇందిర కళ్ళు గట్టిగా తుడుచుకొని లేచివెళ్ళి తలుపుతీసింది. ఎదురుగా తల్లి మాతకాళ్యం నిలబడివుంది. ఆవిడ కూతురు వైపు పరీక్షగా చూస్తూ 'ఎందుకలా వున్నావ్ లేచివెళ్ళి మొహం కడుక్కొని.... చీర మార్చుకో....'

"ఎందుకూ....

'ఎందుకేమిటి .... అవతల అతను వచ్చివుంటే....'


"అతనూ....ఎవరమ్మా...." తెలియనట్లు అడిగింది

'ఇందూ పిచ్చిగా మాట్లాడకు....చెప్పినట్లు విను....' గిర్రున వెనుదిరిగారు. ఇందిర తల్లి వెళ్ళిన వైపు క్షణం చూసి నిర్లక్ష్యంగా మంచం వైపుకు నడచింది. హుఁ... చీర మార్చుకోవాలట! ఎందుకో చిగిర్చిన లేత చిగుళ్ళను నిర్లక్ష్యంగా త్రుంచివేసిన అతని కోసం చీర మార్చుకోవాలట....గుండెలో చెలరేగే దావాగ్నిని అణచుకోలేకపోతున్నది. నది నము దంలో చిక్కుకొని ఎగరలేక ఆశ్రయం కోసం వెతికే పక్షిలా ఎన్నో ఆశా పకంపనలతో నిస్సహాయురాలైన ఇందిర ఒకదరి చేరుకోలేకపోయింది. అబ్బా తల పగిలిపోతున్నది. ఇలా పగిలిపోవన్నా బావుండు .... ఆయనకు నా పీడ వదిలిపోతుంది కణతలు నొక్కుకొంటూ ....కళ్ళు మూసుకొంది. అలాఎంతసేపు వుండిపోయిందో ఇందిరకే తెలియలేదు. మృదువుగా ఒక్కసారి తట్టిలేపుతుంటే కళ్ళు తెరచి చూసింది. ఎదురుగా ఆనంద్ కొడుకు సతీష్‌నిలబడి వున్నారు. ఇందిర కళ్ళు తెరవగానే సతీష్ వుత్సాహంగా, అత్తయ్యా మనింటికి వచ్చారు వాళ్ళపాపదలే వుంది

పా....వ ఇందిర లేచి కూర్చుంది.

అవును అత్తయ్యా పాప అక్కడుంది.. తీసుకురానా ....గుమ్మం వైపుకు పరుగెత్తాడు.

అంతవరకు తోరిగల్లా మనసులో వున్న ఆలోచనలన్నీ పటాపంచలైపాయి..కన్నతల్లి హృదయం వుప్పొంగింది. అంతవరకు బిగబట్టివున్న మాతృ



ప్రేమ కట్టలు త్రెంచుకొని ప్రవహించింది. పా... ప.... ఇప్పుడెలా వుందో! ... మూడేళ్ళనాటి పసిపాపను వూహించుకొంటూ... రాబోయే పాప కోసం ఒళ్ళంతా కళ్ళుచేసుకొని గుమ్మం వైపు చూడసాగింది.

'రా'....అంటూ సతీష్ పాప చెయ్యి పట్టుకొని వస్తున్నాడు లేతగులాబీరంగులో పొడుగా పాంగరే బుగ్గలతో .... బాబ్ చేసిన ఉంగరాల జుట్టుతో.... పెద్ద.. పెద్ద... అందమైన కళ్ళతో .... బిత్తుకు బిత్తు మంటూ దగ్గర వచ్చింది ఇందిర చేతులు చాచి పాపను దగ్గరకు తీసుకొని ఆప్యాయంగా హత్తుకొంటూ....బుగ్గల పై ముద్దులవర్షం కురిపించి మంచం పై కూర్చో పెట్టింది ఇందిర అలా చేయగానే పాప బిత్తరపోయింది. భయంభయంగా ఇందిర వైపు చూసింది.

"నీ పేరేమ్మా.... ఆప్యాయత నిండిన కంఠంతో అడిగింది

పుహుఁ తల అడ్డంగా త్రిప్పింది

"చెప్పవూ.... నా అమ్మాయికదూ.... నీకు బోలు బొమ్మలు కొనిపెడతా...."

వుహుఁ....నాకిన్ని బొమ్మలు కావాలి, రెండు చేతులు పెకెత్తి చూపింది

ఓ....అలాగే .... ముందు నీ పేరు చెప్పాలి.

పా ...ప"

పాపనా. తెల్లబోయింది ఇందిర!

మధ్యలోనే మంచం పై ఎక్కిన సతీష్ అరిచాడు. కాదత్తయ్యా వాళ్ళ నాన్న పిల్చే పేరు అడుగు....తెస్తుంది ఎంత బావుందనుకొన్నావ్!

'చెప్పమ్మా మీ నాన్న నిన్నేమని పిలుస్తారు. అలా అడుగుతున్నపుడు ఇందిర గొంతు వణికింది.

"నీ....తా....నా పేరు అనీత నాన్న నన్ను అని పిలుస్తారు.

నీ....తా....వణుక్కున ఇందిర పాపను రెండు చేతులతో చుట్టేసింది. బొమ్మలెప్పుడి తావ్! ఇందిర మెడచుట్టూ చేతులు వేస్తూ అడిగింది.

రేపిస్తానమ్మా.... ఇందిర జవాబు విని పాప కిల....కిలా .... నవ్వింది. పాప నవ్వు చూడగా నేవులిక్కపడింది. ఆ నవ్వు అచ్చు సుధాకర్ కొంటెనవ్వులా వుంది. పాప ముమ్మూర్తులా తండ్రి పోలికతో పుట్టింది. పాపను చటుక్కున క్రిందకు దింపేసింది, అర్థంకాని పాప కళ్ళనీళ్ళే ....పెట్టింది, పాప నవ్వు చూడగానే వంటినిండా తేళ్ళు... జెర్రులు .... ప్రాకినట్లనిపించింది. సతీష్ .... ఈ పాపను తీసుకపో.... కఠినంగా అన్నది.

హుఁ....హుఁ.... అత్తయ్యా .... మేమిక్కడే ఆడుకొంటామ్....

వెధవాయ్ .... తీసుకపో కొట్టడానికి చెయ్యి పైకెత్తింది.

కొట్టిందన్న భయంతో పాపచెయ్యి పట్టుకొని పరుగుతీశాడు సతీష్. చేతుల్లో మొహం దాచుకుని మంచంపై కూలబడింది ఇందిర. సుధాకర్ రాకలో నిజానిజాలేమిటో ఇప్పుడు తనకు బాగా తెలిసినట్లున్నది. పాపను వాడిగా పెట్టుకొని తనలో అణగారిన కోరికలను విజృంభింప చేసి కొన్నిరోజులు ఉండి తమాషా చూసి మెల్లగా జారుకోవాలని చూస్తున్నాడు. భగవాన్ ఒకగాయాన్నే ఇంతవరకూ మాన్పుకోలేక పోతున్నది. దెబ్బమీద దెబ్బ అన్నట్లు తాను భరించగలదా అంతవిబ్బరం.... భరించేశక్తి తనకు లేదే అందుకే పాపను దూరంచేసుకోవాలి కాదు కాదు....తనే దూరంగా వెళ్ళిపోవాలి.... క్షణం సుధాకర్ మీద కసిలాంటిది కలిగింది. అపుడు తను వున్నన్నిరోజులు అతన్ని సాధ్యమైనంత వరకూ నొప్పిం

దాలి. అతన్నే కాదు పాపనుకూడా ఏడ్పించాలి. అప్పుడుగానీ తెలిసిరాదు. తనవిలు వేపిలో.... ఇందిరమనసు పాషాణంగా మారింది. క్షణంలావ్ని కరిగించేశక్తి దేనికీ లేదనిపించింది.

• • •

అక్కడికి సుధాకర్ వచ్చి రెండు రోజులు కావస్తున్నది. పిల్లల్ని ఇందిర దగ్గరవదలి... అనంత్ మీనాక్షీ ఇద్దరూ పిక్చర్‌కివెళ్లారు. పాపతో ఆటలలో పడిన సతీష్, సురేష్ ఇద్దరూ రామనికచ్చితంగా చెప్పారు. సోఫాలో కూర్చుని వాళ్ళ ఆటలను చూస్తున్న ఇందిరకు చటుక్కున గుర్తొచ్చింది. పైన సుధాకర్ వున్నాడని ఏదో ఆలోచిస్తూ లోపలికివెళ్ళి అట్టపెట్టెతో తిరిగివచ్చింది. ఇందిరచేతిలో పెట్టెచూడగానే పిల్లలుముగ్గురూ దగ్గరగావచ్చారు.

"అత్తయ్యా ఏంటది కుతూహలంగా అడిగాడు సతీష్.

బొమ్మలు. తమాషాగా నవ్వింది ఇందిర.

"బొమ్మలా, నాకివ్వవూ: పాప దగ్గరగా వచ్చింది.

వుండు. అంటూ పాపను దూరంగా జరిపి పెట్టెలోని బొమ్మలన్నీ అన్నదమ్ములిద్దరికీ పంచింది: మరినాకూ పాప ఏడ్పే వైపుచూస్తూ అడిగింది.

"నీకు లేవు."

"ఆలోచిస్తానన్నావుగా ?"

"ఇప్పుడివ్వను" కచ్చితంగా అన్నది

హూఁ.... హూఁ.... నాకివ్వ

వే.... వాగిందిపాప. ఆ అవతలకి.... పిల్లలవైపు తిరిగి సతీష్ సురేష్‌రండి మనమాడుకొందాం:

నేనూ.... నానా.... ఎక్కిగొంతుకతో అడిగింది.

అక్కర్లేదు: ఇందిరలేచివిసిరిపడింది నీతోనేమాడుకోం. మకచ్చికద అత్తయ్యా సతీష్ బొమ్మలొచ్చిన సంతోషంలో వుత్సాహంగా అన్నాడు-

అవమానంతో.... పాపకళ్ళు.... ఇందిర ముందుకు వదలింది. అవమానం పాపకళ్ళ. కర్చుకోకు.... పిల్లలు అనుసరించారు,

దిక్కుతోచనిపోయిన పాప ఏడ్పు లంకించుకొంది.

"ఏంటా.... ఇలారా.... సుధాకర్ అనడంతో ముందుకు వస్తున్న ఇందిర వులిక్కిపడి తలతిప్పి చూసింది. సుధాకర్ పాపనెత్తుకపోతూ కనిపించాడు ఇందిర కసిగా నవ్వుకొని నిర్లక్ష్యంగా వెళ్ళిపోయింది.

• • •

మరో రెండురోజులు గడిచింది. కాఫీ తాగుతూ సుధాకర్ క్రిందికి చూస్తున్నాడు

"బాబూ.... అంటూ లోపలకొచ్చింది మాణిక్యాంబ:

రండత్తయ్యా—.కప్పు టేబుల్‌మీద పెట్టి ఆహ్వానించాడు.

"ఏమీ లేదు నాయనా. మనకు తెలిసి


With Best compliments from

Vijaya Scientific Equipments

5 - 9 - 236,
Aid Road,
HYDERABAD-1
Telephone : 52829
Telegrams : MICROSCOPE

P. B No. 333
Congress Office Road,
VIJAYAWADA-1
Telephone : 3665
Telegrams : EQUIPMENTS

ఆవిడ తిరుపతికి వెళ్తున్నది. ఆవిడకు తోడుగా వాళ్ళచిన్నబ్బాయి వస్తున్నాడు. మంచితోడని నేనూ వెళ్ళాలనుకుంటు న్నాను. నేను తిరిగి వచ్చేంతవరకు నువ్విక్కడే వుండాలిరా!"

"నేనీరోజే వెళ్ళాలనుకుంటున్నావే. యెలా!" ప్రశ్నార్థకంగా ఆవిడవైపు చూశాడు.

'ఈ ఒక్కసారికి నామాటమన్నించు నాయనా.... మధ్యలోనే 'అయ్యో అంత మాటఅనాలా'.... మీ ఇష్టమే.... మీరు వచ్చేంతవరకూ ఇక్కడే వుంటాను'

'మంచిదినాయనా వస్తా'అంటూ ఆవిడ వెళ్ళిపోయింది

ఆ రోజుమధ్యాహ్నమే మాణిక్యాంబ హనుమాయమ్మ, ఆవిడ చిన్నకొడుకూ తిరుపతికి వెళ్లారు.

• • •

మీనా.... మీనా.... ఆనంద్ గట్టిగా అర్చాడు.

అబ్బబ్బా.... వస్తున్నా యెందుకలా అరుస్తారు....కాఫీకప్పుతోవచ్చిన మీనాక్షి కప్పుభర్త కందించింది

ఆనంద్ కొద్దికొద్దిగా త్రాగుతూ .... "అదేనోయ్ ఏవిమెరైనా షికార్ వెళ్దాం లావుంది. ఒంటిమీద స్పృహ వుంటేనా మాట్లాడేది. యెవరైనా వింటేనవ్వుతారు. ఇంట్లో అతనుండీ... మాట పూర్తికాక ముందే "ఆనంద్ నేను చెప్పేది. మధుకర్ వచ్చినప్పటినుంచీ చూస్తున్నాను. ఇంతా అతనితో ఒక్కమాట కూడా మాట్లాడలేదు చేతులారా దానికావరం అదే పాడుచేసుకొంటున్నది. కొద్దిసేపు ఇద్దర్నీ వంటరిగా వదిలితే.... మీనాక్షీ వైపు చూశాడు.

నిజమేనండీ... నాకాఆలోచనే రాలేదు పదండివెళ్దాం....

భర్త చేతిలోనుంచి కాళీ కప్పు తీసుకొని చీర మార్చుకోవడానికి ప్రక్క, గదిలోనికి వెళ్ళింది.

అత్తయ్యా.... అత్తయ్యా .... నాకూ పడవలు. సురేష్ అన్న చేతిలోని పడవలు లాక్కోవడానికి చూశాడు.

ఏయ్.... అల్లరి చేయకు ఇద్దరికీ చేసి స్తాను. అన్నీ చేసేంతవరకూ మీరు చూస్తూ వుండాలి

ఓ... అలాగే ఇద్దరూ బుద్ధిగంతుల్లా సోఫాలో కూర్చున్నారు

మేడపైన గదిలో కాలీ స్లాక్ తొడుగుతున్న.... తండ్రి చెపట్టి లాగుతూ 'ఏవమిక్కలే వుంటామా .... వూరికి పోమా నాన్నా!'

"ఏమ్మా....నీకిక్కడ బాగాలేదా...." బూట్ తొడుగుతూ నవ్వాడు.

నన్ను నా న్న కచ్చి. కచ్చిపోతు అంతాలే... బుగ్గమూతి పెట్టింది

నువ్వు బంగారువి! "ఛీ.... కచ్చి"

అవును నాన్న నేను బంగారం. తండ్రి మెడచుట్టూ చేతులు వేసి చెంప మీద ముద్దిచ్చి...క్రిందకొచ్చింది బూట్లు టక టకలాడించుకొంటూ.

వస్తున్న పాప వైపు చూసింది ఇందిర. క్రిందకు దిగిన పాప నరాసరి పడవల దగ్గరకు వచ్చింది.

ఏయ్.... దూరం. దగ్గరకు రాకు. సతీష్ కాపలాదారుడిలా అదిలించాడు.

"నాకూ...."

-నీకులేదు.... పో....

వూ....నాక్కావాలి .... చటుక్కున రెండు పడవలు చేజిక్కించుకొని పరుగు తీసింది.

వూ....వూ... నా పడవలు. సురేష్ రాగాలాపన అందుకొన్నాడు.

హుష్ ఏడవకు నాన్నా....మనామంచి బాబువి కదూ నీ పడవలు నీకిప్పిస్తా సురేష్ను సముదాయించి పాప దగ్గరకు నడచింది ఇందిర.

పాపా... అది వాడి పడవలిచ్చే .... నీకుంకే కొత్తా .... సతీష్ అడుగుతున్నాడు

'హూఁ....నాది! గుండెలదగ్గర రెండు చేతుల మధ్య పడవలుంచుకొని, ఇవ్వ నన్నట్లు తల అడ్డంగా త్రిప్పింది.

అక్కడికి ఇందిర రావడంతో సతీష్ ఏడుపు మొదలుపెట్టబోయాడు.

అబ్బా వుండరా....సతీష్ను కసిరి ....పాపా వాడి పడవలు వాడికిచ్చేసే!

**మంచికిపోతే....**

టీచరు : ఒరే సత్యం మంచికి పోతే మానవుడు పోగొట్టు కొనే దేమిటిరా?

సత్యం : బస్సులో సీటు సార్.

—చంద్రశేఖర్.

'వుహూఁ....నాది. ఇవ్వను.'

"ఇవ్వవూ. రెట్టించింది

పాప మొండిగా చటుక్కున ఒక పడవ విరిచి క్రింద పడేసింది.

దాన్ని చూడగానే సతీష్ గొల్లు మన్నాడు.

"నీతా....ఏం చేస్తున్నావ్!"మధుకర్ అక్కడికి రావడంతో ఇందిర ప్రక్కకు తొలగింది.

వూ....వూ....ఇది నా పడవ తీసు కొంది.... ఇవ్వమంటే ఇవ్వక ఒకటి విరిచేసింది, వెక్కుతూ పిర్యాదు చేశాడు సతీష్.

నువ్వెందుకు బాబు, నేను తీసిస్తా .... నీతా తప్పుకదూ... పడవలిచ్చేసేమ్మా...

వుహూఁ....నాకు .... తల అడ్డంగా త్రిప్పుతూ చెయ్యెత్తి పోషాను మధ్యకు చూపింది. అక్కడ ఎక్కువగా వున్నా యన్నట్లు.

మధుకర్ వెనక్కి తిరిగిచూసి సతీష్ తలమీద చెయ్యేస్తూ. నీ కన్ని వున్నాయిగా ....అది పాప తీసుకొని నువ్వు మంచి వాడివికాదూ.

చూశ త్రయ్యా. నాకదే కావాలి. కళ్ళు తుడుచుకొంటూ గునిసాడు.

వూ....ఇదేసమయం....పగ తీర్చుకో అంతరాత్మలాంటిది పలుగటం ప్రారంభించింది. ఇందిర వివేకాన్ని కోల్పోయింది. మనస్సు పాషాణంలా మారింది.

"ఏయ్ మర్యాదగా పడవలిస్తావాలేక ....చెయ్యి పైకెత్తింది కొడ్తానన్నట్లు,

ఇందిర అలా అనడంతో కోపంతో ఊగిపోయాడు సుధాకర్.

తండ్రి మొహం చూసిన పాప భయంతో ఒక్కడుగు వెనక్కి వేసింది వూ.... వీశా.... వదవిలా.... ముందుకు చెయ్యిచాపాడు. ఇవ్వనన్నట్టుగా తలూపింది పాప.

ఇవ్వవూ.... చెయ్యిచాపి.... పాపను ముందుకు గుంజి వీపుమీద ఒకటిచ్చాడు. దెబ్బకు కెవ్వుమందేగానీ వడవడ వడ ఒక గట్టిగా పట్టుకొంది. సుధాకర్ పిచ్చివాడై పోయాడు. దబదబమంటూ నాలుగు బాదాడు పాప పడవ వదలి రక్షించమన్నట్టు ఇందిరకాళ్ళకు చుట్టుక పోయింది. మరొకసారి చెయ్యి పైకెత్తిన సుధాకర్ ఆగిపోయాడు. పాపను సముదాయిస్తున్న ఇందిర వైపు కోపంగా చూశాడు హుహు.... ఇలారా! కఠినంగా పిల్చాడు.

ఇందిర కుచ్చిళ్ళలో నుండి తల ఎత్తిన పాప భయంగా తండ్రి వైపు చూసింది.

"రమ్మంటుంటే....

వూ.... వూ.... కొట్టవు ముందుకు రెండడుగులు వేసింది. కొట్టకురా .... పాపను రెండు చేతుల మధ్య యెత్తి భుజంమీదవేసుకొని పైకివెళ్ళిపోయాడు. రెండు చేతుల మధ్య మొహం దాచుకొని క్రింద కూలబడిపోయింది ఆ దెబ్బలు తనకే తగిలినట్లు బాధపడింది. సతీష్ సురేష్ ఇద్దరూ పిల్లిలా ముడుచుక పోయారు. పాప ఏడుపు చాలాసేపటి వరకూ హృదయ విదారకంగా వినిపిస్తుంది.

సుధా.... రా పోదాం! ఆఫీస్‌కి చేతులూపుకుంటూ వచ్చాడు ఆనంద్.

ఆకలిగా లేదానంద్ పుస్తకంలోంచి తల ఎత్తకుండానే జవాబిచ్చాడు.

అదేం ... కాఫీ మజ్జిగన్నం అన్నా తిందురా....

ప్లీజ్ ...బలవంతం చేయకు....సుధాకర్ అనడంతో ఆనంద్ వెళ్ళిపోయాడు.

## అన్నయ్య కమ్ము

ఒకడు: నేనో యువతికి ప్రేమలేఖ వ్రాశాను. దానికి ఆమె జవాబివ్వలేదు కారణం?

రెండోవాడు: అమాయకులను క్షమించేటంతటి గొప్ప గుణం ఆమె కుండి ఉండాలి.

మొదటివాడు: అన్నట్టు ఏమిటో కట్టు!

రెండవవాడు: నేను ప్రేమలేఖ వ్రాసిన అమ్మాయి హృదయం అంత పెద్దది కాదు. వాళ్ళన్నయ్య నామీద ఒక కన్ను వేశాడు అంతే.

—ఆజాద్.

పుస్తకం మడచి ప్రక్కన పడేసి మంచం దగ్గరకు నడిచాడు. పాప నిద్రపోతున్నా కూడా మధ్య మధ్యన వెక్కుతూనే వుంది. ప్రక్కనే కూర్చుని పాప తల నిమురుతూ తననేకవి దేవత ఆవహించింది యెప్పుడూ లేంది పాపమీద చెయ్యి యెందుకు చేసుకున్నాడు ఎర్రగా కందిన బుగ్గల పై ఐదు వేళ్ళు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఛీ... ఛీ....బాధగా అరచేతితో నొసలు రాసుకోసాగాడు ఆ రోజు రాత్రి పాపకు జ్వరం తగిలింది. మరునాటికి తగ్గిపోగా పైగ హెచ్చింది

"ఏమయ్యా....పాపేదీ.... కనపడదే మీనాక్షి అడిగింది.

పాపకు జ్వరం వచ్చిందంది.

జ్వరమా.... నిన్నరాగానే వుందే.

అవునక్కా. రాత్రినుంచే డాక్టర్‌కు ఫోన్ చేశాను రావచ్చు మాటల్లోనే డాక్టర్ వచ్చాడు. సుధాకర్ పైకి వెళ్ళాడు. మీనాక్షి కూడా పైకి వెళ్ళింది.

పాపకు ఇంజక్షన్ చేసి మందురాసిచ్చి వెళ్ళాడు మీనాక్షి క్రిందికిరాగానే యేలా వుంది వదినా....ఇందిర ఆదుర్దాగా అడిగింది.

వంటిమీద స్పృహ లేదు. అయినా. పాప బుగ్గలెందుకలా కందిపోయి వున్నాయ్. అతనేమన్నా కొట్టాడా? ఇందిరా కళ్ళల్లోకి చూస్తూ అడిగింది.

అవును కొట్టాడు. ఆ మూలంగానే పాపకు జ్వరమొచ్చింది. అంటూ ఏడుస్తున్న ఇందిరను చూసి తెల్లబోయింది మీనాక్షి. అసలేం జరిగిందో చెప్పమని గద్దించి అడిగింది.

కళ్ళు తుడుచుకొని ఇందిర జరిగిందంతా చెప్పింది. అంతావిన్న మీనాక్షి ఇందిర వైపు కోపంగా చూస్తూ నీకు బుద్ధి లేదు పాపకు రెండు వడ్డించి వుంటే నీదేం పోయివుండేది.

"చెప్పానుగా .... వదినా"

చాలే మీనాక్షి కసురుకుంది. నీ కసి తీర్చుకోవడంలో యెంత హైరానాలు వుందో తెలుసుకొన్నావుగా" అయినా ఇంకా ఆ నైవేద్యం తాపత్రయం యెందుకు? యెవర్ని సాధించడానికి? ఏమోనమ్మా నీ పద్ధతేం నాకు నచ్చలేదు. ఇలా అయితే మేమంతా కాపురాలు చేసినట్టే. విసురుగా వెళ్ళిపోయింది.

ఇందిర కేంచెయ్యాలో పాలుపోవటం లేదు. ఎంత ప్రయత్నించినా కూడా ఆ రోజు మధ్యాహ్నం సుధాకర్ పిలిస్తేను మెతుకు కూడా తినలేకపోయాడు. అది ఇందిరదృష్టిని దాటిపోలేదు.

• •

వదినా, వదినా రాత్రి డైనింగ్ రూము లోనికి వచ్చిన ఇందిరవైపు ప్రశ్నార్థ

కంగా చూసింది మీనాక్షి.

అన్నం, కూరలు అవీ ప్లేటులో పెట్టుకొని పైకి తీసుకవెళ్ళాను. తలవంచుకొని అంటున్న ఇందిర దగ్గరకు వచ్చిన మీనాక్షి ఆప్యాయంగా అతవడుచు తల నిమురుతూ తీసుకవెళ్ళమ్మా.... అది కూడా వన్నదగాల్నా.


కానీవడినా ఆయనకు కోపమొస్తే మధ్యలో నే ఆగిపోయింది ఇందిర.

ఛ.... అలాంటి భయాలేమీ పెట్టుకోకు. కోపమొచ్చి అతనేమన్నా అన్నా కూడా బదులు అనకు. అయినా సుధాకర్ మటుకు ఏమంటాడు వెళ్ళు ఇందిరను పైకి పంపి తృప్తిగా నిశ్వాసించింది.

• • •

పైకి వెళ్ళిన ఇందిర గుమ్మంలోనే ఆగిపోయింది. లోపల దృశ్యం చూసి చలించిపోయింది. యేకను అరచేతిలో మొహం అసహాయంగా కదులుతున్నది. ఒకచెయ్యి పాపమీద వేసి వున్నది. ఇందిర క్షణం సుధాకర్ వైపు చూసి లోపలికి నడచింది. అలికిడికి తల యెత్తి చూశాడు. ప్లేటు టేబుల్ మీద పెట్టి వెనుదిరిగిన ఇందిర ఆగిపోయింది. ఇద్దరికళ్ళూ కలుసుకొన్నాయి. ఇందిర కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. ఇందిర కళ్ళల్లో నీళ్ళు చూడగానే మొహం

గ్రాము TEXMOTOR ఫోన్ 3874




టెక్స్మో మోటార్లు & పంపులు
ఒక సంవత్సరం గ్యారంటీ.
టెక్స్మో యిండస్ట్రీస్
హెడ్డాఫీసు: కోయంబత్తూరు పార్కురోడ్డు — విజయవాడ-1

ప్రక్కకు త్రిప్పుకొన్నాడు సుధాకర్.

సుధాకర్ మొహం తిప్పేసుకోవడం చూసి ఇందిర చిన్నబుచ్చుకుంది.

వడివడిమాటలు గుర్తుతెచ్చుకొని తానే ముందు పలకరించింది. భోంచేద్దురుగాని రండి? మెల్లగాపిల్చింది.

"వద్దు" ముభావంగా అన్నాడు.

పాపకేంచేస్తుంది, తగ్గిపోతుందిమీరు రండి.

"అబ్బా నన్ను ... విసిగించకు తినాలని లేదు" అలసటతో నీరసించి వాడిపోయిన ఆ మొహాన్ని చూడగానే జాలేసింది. దగ్గరగా వెళ్ళిన ఇందిర సుధాకర్ చెయ్యిపట్టుకొంది. వులిక్కిపడి తలయెత్తి చూశాడు. ఇందిర చేతిస్పర్శ తగలగానే అదోలా అనిపించింది సుధాకర్‌కు. చెయ్యిపట్టి లేవతీస్తూ ప్లీజ్. కాదనకండి అర్థిస్తున్నట్టుగా అన్నది. క్షణంఇందిర మొహంలోనికి పరీక్షగా చూసిన సుధాకర్ లేచి టేబుల్ దగ్గరకు నడిచాడు.

సుధాకర్ తినడం పూర్తికాగానే ప్లేటు తీసుకొని క్రిందకు వెళ్ళి.... పిల్చిపెళ్ళి పైకి వచ్చింది. సుధాకర్ సిగరెట్ కాలుస్తూ బాల్కనీలో పచార్లు చేస్తున్నాడు. ఇందిర పాపదగ్గరకు వెళ్ళి కూర్చుంది.

లోపలికొచ్చిన సుధాకర్ ఇందిర వైపు చూస్తూ భోం చేసావా? అడిగాడు. బదులుగా తల వూపటం చూసి .... "నువ్వెళ్ళు ... పాపదగ్గర నేనుంటాను" గోడవైపు చూస్తూ అన్నాడు.

మీరు వెళ్ళిపడుకోండి. అలసిపోయారు. పాప దగ్గర నేనుంటాను తల ఎత్తకనే ఇందిర మెల్లగా అన్నది.

ఇందిర వైపొకసారి చూసిన సుధాకర్ అక్కడే వున్న పడక కుర్చీలో కూర్చుని కళ్ళమీద చేతులుంచుకొని వెనక్కి వాలాడు.

చాలా సేపటివరకూ కూర్చున్న ఇందిర నడుము నొప్పి పుట్టడంతో పాప పై చెయ్యివేసుకొని అలానే వెనక్కు వాలింది

మగత నిద్రలో వున్న ఇందిర వులిక్కిపడి కళ్ళు తెరచింది.

"నాన్న కొత్తకు.... నా పడవ .... వూవూ.... వాడి.... పాప నిద్రలో కలవరించడం చూసి పూర్తిగా లేచికూర్చుంది. పొట్టమీద చెయ్యి వేయగానే చుర్రుమంది. "అబ్బా .... చెయ్యి తీసేస్తూ జ్వరం మండిపోతున్నదే జ్వర తీవ్రతలో పడక పొందని పాప అమ్మ .... అమ్మా అని ఏడ్వసాగింది. ఇందిరకెవరో కడుపులో త్రిప్పినట్లనిపించింది. పాపను రెండుచేతుల మధ్యా లేవనెత్తి భుజంమీద వేసుకొని జోకొడుతూ ఇటు అటు తిరగసాగింది. పాపఏడ్పుమానింది కానీ సన్నగా మూల్గనారంభించింది పాప మూల్గవినగానే బిత్తరపోయింది. ఇందిర గబగబా సుధాకర్ దగ్గరకు నడచింది. వెనక్కి వాలి నిద్రపోతున్న సుధాకర్‌ను మెల్లగా కదిపింది రెండురోజులు నిద్ర లేక అలసిపోయి మంచినిద్రలో వున్న సుధాకర్ లేవలేకపోయాడు.

"ఏమండీ.... మరొకసారి మృదువుగా తట్టి లేపింది."

వులిక్కిపడి కళ్ళు తెరచిన సుధాకర్ క్షణం అయోమయంగా చూశాడు. అతని కళ్ళు జ్యోతుల్లా ఎర్రగా వున్నాయి. మరుక్షణమే లేచి నిలబడుతూ "ఏమయింది ఇందూ పాపకేలా వుంది"

చేతులు చాపాడు.

మీరు ముందు వెళ్ళి డాక్టర్ గారికి ఫోన్ చేయండి. పాపకు జ్వరం మండి పోతున్నది.

పిచ్చిగా క్షణం ఇందిర వైపు చూసిన సుధాకర్ మరుక్షణమే ఫోన్ చేయడానికి ....గా మ క్రిందికి దిగాడు.

మరో పావుగంటకంతా డాక్టర్ పరశురాం వచ్చాడు. పాపకు ఇంజక్షన్ చేసి భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పి వెళ్ళారు. మందు పనిచేయడంవల్లనేమో పాప మగతగా మత్తుగా నిద్రపోయింది.

• • •

పాపకు మూడోరోజు జ్వరం తగ్గి నార్మల్‌కి వచ్చింది.

ఇదుగో, పాపకు మందివ్వాలి లోపల నుంచి మీనాక్షి కేకేసింది.

లేదు వదినా. ఇప్పుడే వెళుతున్నాను కుంకుమభరిణ క్రిందపెట్టి మరొకసారి అద్దంలో చూసుకొని పైకి వెళ్ళింది.

"నాకొద్దు....ఛో" .... మందు గ్లాస్ వున్న సుధాకర్ చెయ్యి తోసేస్తూ, పాప మొండిగా అంది.

ఊ .... మొండిగా తయారౌతున్నావ్ నాకోపం వచ్చిందంటే మనిషిని కాను. సుధాకర్ బెదిరించాడు.

క్షణంపాప కళ్ళలో భయం తాలూకా చిహ్నాలు సూచించినా, మరో క్షణమే తల అడ్డంగా త్రిప్పింది. చేదుమందు గుర్తుకు వచ్చిన పాప.

గుమ్మంలో నుండి చూస్తున్న ఇందిరకు పాప మొండితనం చూసి నవ్వు వచ్చింది లోపలికి వస్తూ ఇలా ఇవ్వండి. నేను తాగిస్తాను. సుధాకర్ చేతిలో నుండి మందుగ్లాసు అందుకొంది.

"నా కొద్దమ్మా .... పాప బోర్లా పడుకొంది."

మందుగ్లాసు ప్రక్కనపెట్టి పాపను లేపుతూ నా తల్లివి కదూ, మందు తాగావంటే నీకు చాక్లెట్లిస్తా"

ఏదీ....పాప చెయ్యి చాపింది.

ముందు మందు తాగు పాప గడుసుతనానికి మరొకసారి నవ్వు వచ్చింది.


"నాకొద్దు .... ఛో"

సరే....తీస్తానుండు క్రిందికి వెళ్ళి గుప్పెడు చాక్లెట్లు తెచ్చి పాపముందు పోసింది

ఇంతింత కళ్ళతో చాక్లెట్లవైపు చూసిన పాప లేచి గబుక్కున గ్లాసందుకొని మందు తాగింది. "అమ్మా నువ్వు మంచిదానివే చాలా, నాన్న కన్నా కదూ?"

పాప మాటలతో ఇందిర గతుక్కుమంది. "అబ్బే లేదమ్మా .... నాన్నారు కూడా మంచి. ఇందిర అనడంతో అవును నాన్నారు మంచి ....పాప కిలకిలనవ్వింది. ఇందిర క్రిందికి దిగింది.

నాల్గురోజుల్లో తిరిగి పాప ఆరోగ్యాన్ని పుంజుకొంది. మరో నాల్గు రోజుల్లో



తిరిగినపాపని తల్లి దగ్గరనుండి బాబు వచ్చింది

ఆ రోజు మోడం పట్టి చల్లగా ఈదురుగాలి వీస్తున్నది. ఆకాశం దట్టంగా మేఘాలు కమ్ముకొన్నాయి ....ఏక్షణాన కుండపోతగా వాన కురవబోతుందో అన్నట్లుంది ప్రకృతి. రాత్రంతా దగ్గుతూ బాధపడిన సురేష్‌కు స్వెట్టర్ తొడుగుతున్న ఇందిరను చూసి నాకూ స్వెట్టర్ పాప గునిసింది.

"మీనాన్నను అడిగి తీసుకురా!" వేస్తాను ఇందిర అంది.

"లేదు.... పాపచేతులు తిప్పుతూ చెప్పింది."

పోనీ నీకు కొత్తది కొనిస్తాను నవ్వుతూ తలతిప్పుతున్న పాపను ముద్దుపెట్టుకొని సురేష్‌ని తీసుకుని కారులో బజారుకు వెళ్ళింది

• • •

తనకు కొనిచ్చిన ప్యాకెట్స్‌తో సతీష్, సురేష్‌లిద్దరూ ఆనందంగా తల్లి దగ్గరకు పరుగెత్తారు.

నవ్వాలా, నాన్నకు చూపుదాం. మొహాన

గోర్టికోలా నిలబడిన పాప అమ్మా, ఆనందం వెల్లివిరియగా ముద్దుగా అంటున్న పాపవైపు తృప్తిగా చూసిన ఇందిర మాతృహృదయం చిన్నగా నిట్టూర్చింది.

పైకివచ్చినపాప తండ్రిముందు అంగడిలా పరచి ఇదీనాకు ఇదినాకు ఇది నాకు....అనిబూట్లు....గౌన్లు....బొమ్మలు చూపుతున్న పాపవైపు చూస్తూ యెవరు కొనిచ్చారమ్మా! కుతూహలంగా అడిగాడు సుధాకర్.

"అమ్మ గుమ్మంవైపు చూపిన పాప చటుక్కున తండ్రి మెడ చుట్టూ చేతులు వేస్తూ నాన్నా అమ్మ మంచిది.... నా కెన్నో కొనిచ్చింది. తల్ని గుండ్రంగా త్రిప్పింది.

తలతిప్పి గుమ్మందగ్గర నిలబడివున్న ఇందిరను చూసిన సుధాకర్ పాపవైపు చూస్తూ... కాదమ్మా నీకు అమ్మకచ్చా!"

ఇందిర మొహం సుధాకర్ మాటలతో ఎర్రబడింది.

కాదు నాన్నా ....అమ్మ మంచిది పాపఅనడంతో సుధాకర్ అందుకొన్నాడు అమ్మ యెందుకు మంచౌతుంది నీ కొక్కదానికేగా అన్నీ కొనిచ్చింది. నా కేమన్నా తెచ్చిందా? మీ అమ్మతో చెప్పు." అమ్మా నాన్నకుకూడా ఏమన్నాకొని....లేకుంటే నాన్నకమ్మ కచ్చిఅంటాడట" ఓ ఇప్పుడే చెప్తా తుర్రుమంది ఇందిర దగ్గరకు పాప

పాపను యెత్తుకొన్న ఇందిర లోపలకొస్తూ "మీనాన్నకు కొనిచ్చేటంతదాన్ని కానమ్మా నేను.

యెందుకో తెలుసుకోవన్నా ! సుధాకర్ అనడంతో.

పాపను క్రిందకు దింపిన ఇందిర సుధాకర్ పై కోపంగా చూసి "తెలిసీ తెలియనట్లు నటించడం బుద్ధిమంతుల లక్షణం కాదు" అని వెటకరించింది.

"ఇంకా సుధాకర్ నవ్వడంతో ఆగి కోపం వెటకరిగిపోయినట్లు చూసింది.

ఇంకా నామీద కోపం తగ్గలేదా? కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు

"పిచ్చివానికోపం పెదవికి చేటు. నిర్లక్ష్యంగానైనా అయినా మీ మీద కోపం చేసుకోడానికి నేనెవర్ని.

ఇంతలో అంతలో, నా కేమీకావా? ఇందిర మౌనంగా వుండడం చూసి దగ్గరకువస్తూ జరిగిందంతా మర్చిపో ఇందిరా విన్న మనస్ఫూర్తిగా క్షమార్పణకోరి, తీసుక పోవడానికి వచ్చాను నా కోసం రాక పోయినా పాపకోసమైనా రావాలి.

చురుగ్గా తలయెత్తి చూసింది ఇందిర. అణచుకున్న కోపంతో దహించుకుపో సాగింది. యెంత అమాయకులు. జరిగింది మీరు తేలిగ్గా మర్చిపోగలరనుకొం టాను. కానీ నే నెలా మర్చిపోలేను. తిరిగిరా పాపనైనా చూసుకోనిచ్చారా? అప్పుడు లేనివరం ఇప్పుడేమొచ్చింది. అయినా ఎంత హాస్యాస్పదం. పాపకోసం రావాలట. పాపలేకుంటే మీకు నా అవసరం లేదుగా? ఇక్కడున్నన్ని రోజులు పాప తల్లిగా కాక ... ఒక ఆయాగా నా కర్తవ్యాన్ని నిర్వహించాను యెందుకు నాకా లేనిపోని వ్యామోహాలు రేకెత్తిస్తారు మీ సంగతి నా కేమీ కొత్తగాదు వీణలు మీటడం... మీటి తంత్రులు తెంపేరకం. క్షమించండి నేను రాలేను. మోడు వారిన నా జీవితంలో వసంతం చిగురించి మళ్ళీ మట్టిపాలు చేయకండి. మధ్యలో గొంతుపోగా మాట్లాడలేక మొహం చేతులతో కప్పుకుని క్రిందకు పరుగు తీసింది.

ఇందిర మాటలకు సుధాకర్ శిలా ప్రతిమవలె నిలబడిపోయాడు.

పాప తననేమీ పట్టనట్లు ఆటలలో మునిగిపోయింది.

ఆ రోజురాత్రి సురేష్ కు అన్నం కలుపుతున్న ఇందిరను చూసి ఆనంద్ విసుక్కోసాగాడు. ఇంకా ఆ సమానం నిక్కచ్చి గాడనతన్న పాపనుగాఠ పట్టిం చుకోవే? నెత్తిపాపను తీసుకొని లోపలి కి సుధాకర్ని పిల్చారా? యెవ్వరూ లేంది అన్న గొంతులోని కఠినత్వానికి జడిసి మారుమాటక్కై చెయ్యి కడిగి పైకి వెళ్ళింది. పైకి వెళ్ళిన ఇందిర గుమ్మంలోనే ఆగి పోయింది.

"నాన్నా....నాన్నా యెక్కడికి" అంటూ వస్తున్న సుధాకర్ని పాప అడిగింది.

"వూరికమ్మా" తనని చేసుకపోతూ అన్నాడు.

"ఏ వూరికి?"

మనవూరికి టాటాయికి వెళ్దాం....

"అమ్మరాదా?"

రాదు. ముభావంగా అన్నాడు.

"యెందుకు రాదు?"

"ఏమోనాకేం తెలుసు."


## ది ఏలూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

నెం 1356 ఏలూరు.

(స్థాపితం : 1941) ఫోన్ : 148

President : శ్రీ పెండా వెంకటరత్నం F.S.A.A.

ఫిక్సెడ్, సేవింగ్సు, కరెంటు, రికరింగు డిపాజిట్లు స్వీకరించబడును.

ఫిక్సెడ్ డిపాజిట్లపై ఈ క్రింది విధముగా ప్రతి ఆరుమాసములకు వడ్డీ చెల్లించబడును.

(1) 6 మాసములకు 5½ o/o P.A.
(2) 12 మాసములకు 6½ o/o P.A.
(3) 24 మాసములకు 7¼ o/o P.A.
(4) 36 మాసములకు 8 o/o P.A.
(5) 48 మాసములకు 8½ o/o P.A.
(6) 60 మాసములకు 9 o/o P.A.
(7) 72 మాసములకు 9½ o/o P.A.
(8) 84 మాసములకు ఆ పైన 10 o/o P.A.

సేవింగ్సు డిపాజిట్లపై 4 o/o   కరెంటు డిపాజిట్లపై 1 o/o   రికరింగ్ డిపాజిట్లపై o/o

ఈ బ్యాంకిలో వుంచబడిన ఫిక్సెడ్ సేవింగ్సు, కరెంటు, రికరింగ్ వగైరా అన్ని తరగతుల డిపాజిట్లకు రు 10,000/- వరకు డిపాజిటు ఇన్స్యూరెన్సు గ్యారంటీ గలదు.

ప్రత్యేక సదుపాయములు తెలుసుకొనగోరువారు బ్యాంకి పనిచేయు వేళలందు తెలుసుకొన వచ్చును.

హెచ్. వి. కృష్ణమూర్తి కార్యదర్శి

"చెప్పనన్నా?" పాప వణుకుతూగా అడిగింది.

విసిగించావంటే తంతాను.

"ఊ....ఊ .... అమ్మ కావాలి .... మన్మేగా చెప్పావ్ అమ్మను తీసుకవస్తా ననీ"

అప్పుడు చెప్పాను. కానీ ఇప్పుడు రాదు. సుధాకర్ కంఠంలో విసుగు ధ్వనించింది.

"ఎందుకు రాదు? నాకు అమ్మే కావాలి.హాఁ....హాఁ .... హాఁ .... అమ్మ నాన్నా"

"అమ్మ.... అమ్మ.... అమ్మ! నా ప్రాణం తీస్తున్నావ్. అసలే చిరాగ్గా వున్న సుధాకర్ పాప విసిగించడంతో మరీ విసిగిపోయాడు, కోపం తారస్థాయి నందుకొంది. మరొకసారి అన్నావా వీపు చిట్లుతుంది.

తండ్రి కసురుకోవడంతో.... పాపకు ఏడ్పు ముంచుకొచ్చింది. అయినా విడ వక 'అమ్మ నాన్నా, పాపమాట పూర్తి కాకముందే నోర్ముయ్ .... పాప చెంప చెళ్ళుమంది, దెబ్బతిన్న పాప బావుర మంది. నోరె త్తావంటే మరొకసారి కొట్ట డానికన్న చెయ్యి ఎత్తిన సుధాకర్ ఆగిపోయాడు. చటుక్కున ముందు కొచ్చిన ఇందిర సుధాకర్‌ను ప్రక్కకు నెట్టి పాపను తీసుకుని క్రిందకువచ్చేసింది.

ఏమ్మా....అతనితో చెప్పావా ఎదు రుగా వచ్చిన ఆనంద్ అనగడంతో 'లేదు మన్నెళ్ళు....' అని పాపను ముందుకు తీసుకువచ్చింది.

• • •

సుధా .... ఆకలి మండిపోతుంది. రామయ్యా స్వామి పైకి వచ్చిన ఆనంద్ నవ్వుతూ అన్నాడు.

సారీ....నా కాకలిగా లేదు .... ఆదీ కాక పూరెళ్తున్నాను.

ఏమిటీ.... ఊరా? .... ఇలేనాటివే అమ్మ రావాలి. కొత్త అల్లుడివిగా. ఇందిరను పెట్టడం చేయటం వుండగా మా పని....' బావమరిది హాస్యంతో అన్నాడు.

ఇందిరను తీసుకవెళ్ళటంలేదు మధ్య లోనే అన్నాడు.

"అంటే...." అర్థంకానట్టు అడిగాడు.

ఏమీలేదు, ముభావంగా అన్నాడు.

"అయితే మనిద్దరికీ వచ్చిందేం దుకు?" సుధాకర్ కళ్ళల్లోకి సూటిగా అడిగాడు.

మొదట ఇందిరను తీసుకపోవాలను కున్నాను ఇప్పుడు తీసుకపోకూడదని పిస్తున్నది.

అదే....ఎందుకంట? నిగ్గదీసాడు.

చెప్పను.... నీకనవసరం.... మొహం తిప్పేసుకున్నాడు.

సు....ధా.... క .... ర్ .... గట్టిగా అరిచాడు.

ఎందుకలా అరుస్తావ్ ఆనంద్ వైపు కోపంగా చూశాడు.

"షటప్....యు షట్ గట్ అవుట్ ....గుమ్మం వైపుకి చెయ్యి చూపుతూ ఉరిమాడు. నాకు తెలుసు పాముకు ప్రేమతో పాలుపోసి పెంచినాకూడా దాని స్వభావం మానదు మను వ్వాగుని .... ఆ సంగతి తెలిసి కూడా ఇందూ బాగు పడుతుందని చేరదీశాను. అది చెప్పినట్టే అయ్యింది. మోడుబారిన దాని జీవితంలో ఆశలు చిగురించేలా ఎందుకు చేశావ్? దానిమీద ఇష్టం లేనివాడివి ఎందుకు రావాలి? పాపతో దానికి దమవేర్పరచి జీవితంమీద ఆశతో చిగురుటాకులు దాల్చేటప్పుడు నిర్లక్ష్యంగా నీ కఠోర హస్తంతో త్రుంచివేయడానికి ఆక్ర మించి వనిగట్టుకొని రాకుంటే ఏం? ఏడ్వుందు కాకికేం తెలుస్తున్నట్టు ఇందూ బాధ నీకేం తెలుసు. గతాన్ని ఇప్పుడిప్పుడే మర్చిపోతూ ప్రశాంతంగా గడిపే సమయంలో రాయి విసిరినట్లు నీ రాకతో అదెంత నరకయాతన అనుభ విస్తుందో నీకు తెలుసా?" ఆయాసంతో అరసెకన్ ఆగాడు.

"ఆనంద్....అంటూ సుధాకర్ ఏదో చెప్పబోయాడు....


# అజంతా హోటల్

శాఖాహార, కాఫీ, భోజన విశ్రాంతి భవన్

ఏలూరుకోడ్డు, విజయవాడ-2

వివాహాది శుభ కార్యములకు టీ, డిన్నరుపార్టీలకు మా ప్రత్యేకత.

ఒకసారి ఆర్డరు చేసిన మీకే తెలియగలదు

దయచేయుండి. మీ ఆదరాభి మానాలను పొందిన హోటల్

అ జ ం తా కు

కమ్మని వంటకాలు, మర్యాదమన్ననలకు పెట్టింది పేరు అజంతాహోటల్

మీ

ఫోను : 8841

మొవ్వ, వెంకటేశ్వరరావు ప్రొప్రయిటర్.

ఆనంద్ అతని వైపు అసహ్యంగా చూస్తూ.... చాలు, చాలు ముద్దొచ్చేటట్లు చేశావు. వుండు నీ పాపను తీసుకొస్తాను. ఇద్దరూ కలిసి ఏ గంగలో అన్నా దూకి చావండి మా కనవసరం.... ఇన్నాళ్లో నీ మొహం నాకు చూపకు.. పాపను తీసుకురావడానికి విసురుగా క్రిందికి దిగాడు.

ఇం....ది....రా .... ఆనంద్ గావు కేకకు పాపకు అన్నం తినిపించి నీళ్ళు తాగిస్తున్న ఇందిర అదిరిపడింది ఆనంద్ రౌద్రాకారం చూసిన ఇందిర భయపడుతూ వదిన వైపు చూసింది.... మీనాక్షి పరిస్థితి కూడా ఇంచుమించు అలాగే వుంది. పిల్లలు బిక్కచచ్చిపోయి చూస్తున్నారు.

ఇందిర కాళ్ళదగ్గర నిలబడి వున్న పాపను చెయ్యిపట్టి లాగుతూ....పో .... అవతలకి విసురుగా తోశాడు.... అలవోకగా నిలబడి వున్న పాప ఆనంద్ తోసిన తోపుకు బోర్లా పడిపోయింది.

ఏడుస్తున్న పాపను ఎత్తబోయిన ఇందిర చెయ్యి పట్టుకొంటూ, "చావనీ పీడ వదిలిపోతుంది .... తెల్లబోయి చూస్తున్న ఇందిరను 'వెళ్ళవతలకి' కసురుకొన్నాడు,

పాప ఏడ్పువిని క్రిందకు వచ్చిన సుధాకర్ "నువ్వూ ఒక మనిషివేనా" ఆనంద్ వైపు ఒకసారి చూసి.... పాపను ఎత్తుకొని సూట్‌కేసు తేవడానికి పైకి వెళ్ళాడు.

"ఏం జరిగిందండీ — ధైర్యం తెచ్చుకొంటూ మీనాక్షి అడిగింది.

ఏం జరిగిందా అంటూ జరిగినదంతా చెప్పాడు. చెప్తూ చూశావా మీనా ఎంత దుర్మార్గుడో ఎప్పుడెప్పుడువచ్చి ఆడించి పోవడానికి ఇందూ ఏమన్నా ఆటబొమ్మను కొన్నాడా. లోలాయిలో వాడి మాటలు విన్నప్పుడే నా కనుమానం వేసింది. కాని ఆ గొంతుకొని మార్దనకు కంగిపోయాను. నా కోసం కాకపోయినా పాపకోసమైనా ఇందూను తీసుకపోతానన్నాడే ఇప్పుడేమైయింది. ఇందూను తీసుకవెళ్ళడట. ఎంత ధైర్యం .... అయోమయంతో తిట్టాగాడు. అంతా వింటున్న ఇందిరకు మతిపోయింది. అయితే సుధాకర్ నిజంగా తనను తీసుకపోవడానికే వచ్చారా .... నా కోసం.... రాకపోయినా, పాపకోసమన్నా రావాలన్న సుధాకర్ మాటలు గుర్తుకు రాగానే ఇందిరపని పోయింది. ఏదో చెప్పడానికి నోరు తెరచిన ఆనంద్‌ను వారిస్తూ.... నీకు.... నీకు .... తెలీదన్నయ్యా" ఒక్క వుదుటున పైకి పరుగు తీసింది, తెల్లబోయి ఇద్దరూ మొహాలు చూసుకొని నిలబడిపోయారు.

• • •

గీచుకపోయిన మోకాలికి, పౌడర్ రాసి, కర్చీఫుతో కట్టుకట్టి, వెనుదిరిగిన సుధాకర్ ఆగిపోయాడు.

గుమ్మంపై ఒకకాలు వేసి, రెండు చేతులూ గుమ్మానికి పట్టుకొని కొద్దిగా ముందుకువంగి. నిలబడివున్న ఇందిర ఇక నిలబడలేనట్లు.... ఒక్కపరుగులో వెళ్ళి సుధాకర్ మీద వాలిపోయింది.

ఈ హటాత్ సంఘటనకు....బిత్తరపోయాడు. తేరుకొని గుండెల్లోతలపెట్టుకుని ఏడుస్తున్న ఇందిర తలనిమురుతూ క్షమించుఇందిరా.... మీఅన్నయ్యఅన్న దానిలో తప్పేమీలేదు. అందుకే వెళ్ళిపోతున్నాను.

"కాదు....కాదు....మీరేనన్ను క్షమించాలి. అన్నయ్య చెప్పేంతవరకూ నాకు తెలియనే తెలియదు. నేనూవస్తా నన్ను తీసుకవెళ్ళండి. చేతుల్లో మొహందాచుకొని ఏడుస్తూనిలబడి వున్నఇందిరవైపు చూసి,

మంచంచివర కూర్చుని ఊగుతున్న పాపనుపడుకోబెడ్తూ చిన్నరిక్వెస్టు ఇందిర పాప నిద్రపోతున్నది. మీ అన్నయ్యతో చెప్పు రేపువెళ్ళిపోతాను. నువ్వే మోనాతో రావాలని అంటున్నావ్. ఇష్టంలేకున్నా పాపకోసం నీ ఆశయం చంపుకొని అక్కడ నువ్వెక్కువ రోజులూ వుండలేవు సుధాకర్ మాట పూర్తి కాకముందే గట్టిగా అరచింది. ఇందిర. "కాదు కాదు నేను మాట్లాడలేక దుఃఖంతో కుర్చీలో కూలబడింది.

"ఏమిటినువ్వు....చెప్పు ... దగ్గరగా వస్తూ అడిగాడు"

"నేను పాపకోసం కాదు....మీ.... మీ....మీ కోసంవస్తాను" ఏడుపు ఆపుకొంటూ యెలాగో అన్నది.

సుధాకర్ తనచెవులను తనేనమ్మలేకపోయాడు. నిజమా! ఇందిరాకూర్చున్న కుర్చీచేతులమీద చేతులువేసి ....కొద్దిగా ముందుకు వంగుతూ అడిగాడు.

కళ్ళకు చేతులడ్డుపెట్టుకొంటూ నిజం.. నిజం.... కాదనకండి నేనూ వస్తాను.

"యెందుకొస్తావ్!" తృప్తిగా నవ్వుతూ తమాషాగా అడిగాడు.

చేతులుతీసిన ఇందిర.... చటుక్కున సుధాకర్ మెడచుట్టూ చేతులు వేస్తూ.... "ఏమో....ఏమో" నాకుతెలియదు అస్పష్టంగా అన్నది "నేను చెప్పేదా" కొంటెగా అడిగాడు. ఇందిర బుజాలు చుట్టూ చేతులు వేస్తూ అన్నాడు.

"చెప్పండి" ఇందిర మెల్లగా అన్నది ముందుకువంగిన సుధాకర్ ఇందిర చెవిలో గుసగుసలాడాడు.

ఛీ ఛీ సిగ్గుతో మొహం చేతుల్లో దాచుకొంది ఇందిర. తృప్తిగా నవ్వుకొన్నాడు సుధాకర్. అతని హృదయంలో కోటి వీణలు సున్నితంగా యెవరో మీటినట్లయింది. ★